# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

- మిల్లర్లు లోడింగ్,అన్లోడింగ్ లో నిబంధనలు పాటించాలి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



9లో

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 3-05-2025 పేజీ :-20




## రాయికోడ్ మండలంలో
# ఆగని అక్రమ మొరం దందా

- పట్టా భూమి మరియు అసైన్డ్ భూములలో అక్రమంగా తవ్వకాలు
- ఓ నాయకుడి, అధికారుల కనుసైగలో మొరం తవ్వకాలు.
- ప్రైవేట్ వెంచర్లకు, మెటల్ రోడ్లకు మొరం తరలింపు.
- ఒక్కో టిప్పర్ కు రూ.2000 నుంచి 3500 చొప్పున విక్రయం.
- మామూలుగానే తీసుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు.
- గతంలో సంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇన్చార్జి పిపాడ్ పల్లి మోహన్ ఫిర్యాదు.
- ప్రభుత్వ రాయల్టీకి ఎగనామం.

2లో




# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

8లో




# అదుపుతప్పిన ద్విచక్రవాహనం : వ్యక్తి మృతి

**నాగర్ కర్నూల్, మే 2 ప్రజా జ్యోతి :** నాగర్కర్నూల్ జిల్లా బల్మూరు మండలం మైలారం స్టేజ్ సమీపంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగిందని.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండల కేంద్రానికి చెందిన గల్లేటి ప్రభాకర్ (40),సత్యనారాయణ కలిసి బైక్పై లింగాల నుంచి బల్మూరుకు వస్తున్న క్రమంలో మార్గమధ్యలో మైలారంస్టేజ్ సమీపంలో వాహనం ఒక్కసారిగా పడిపోయిన ప్రమాదంలో ప్రభాకర్ చనిపోగా,సత్యనారాయణకు గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రాయికోడ్ మండలంలో ఆగని అక్రమ మొరం దందా




రాయికోడ్ మే 2 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో మొరం అక్రమ రవాణా ఆగడం లేదు. రెవెన్యూ శాఖలోని ఒక అధికారి మరియు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండల ఆధ్వర్యంలో అక్రమార్కులు కలిసి ధనార్జనే ధ్యేయంగా ప్రకృతి సంపదను కొల్లగొడుతూ అక్రమదందా జోరుగా సాగిస్తున్నారు. వివరాలు కెళ్తే.. మండలంలోని శంషుద్దీన్ పూర్ గ్రామ పరిధిలో శుక్రవారం పట్టపగలే ప్రొక్లీనర్ జెసిబి తో మొరం తవ్వి పెద్ద పెద్ద టిప్పర్లలో అక్రమంగా రవాణా జరిపారు. వీరి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వ భూములను కాకుండా అసైన్ మరియు పట్టా భూములలో ఉండే మొరం తరలిస్తూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులనే బుట్టలో వేసుకొని మాయ మాటలు చెప్పి అక్రమంగా మొరం తరలిస్తూ ప్రైవేటుకు భారీగా అమ్ముకుంటూ ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని ఎగ్గొడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతూ ఒక్కో టిప్పర్ కు రూ.2000 నుంచి 3500 చొప్పున తీసుకుంటూ లక్షల రూపాయల ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. గ్రానైట్, కంకర,ఇసుక క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు భూగర్భ గనుల శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ భూగర్భ జలాలు, నీటిపారుదల శాఖ, వ్యవసాయ ఇతర శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు. ఏలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్న స్థానిక రెవెన్యూ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు యదేచ్ఛగా సాగిస్తున్నారని స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. పలు గ్రామాల్లో అక్రమంగా మొరం తవ్వకాలపై బదిలీ అయిన తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు స్పందించకపోతున్నారు.. అంటే స్థానిక రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయి నిద్రమత్తులో ఉన్నారో ప్రజలకు అర్థమవుతానందని అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగుల వేస్తున్నారని హెచ్చరించారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియపరిచిన చూసి చూడనట్లుగ వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులకు ప్రజలు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంపై అధికారుల కనుసైగలలో ఈ తతంగమంతా జరుగుతుందని అనుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక సంబంధిత అధికారుల పట్ల శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# విధుల్లో చేరిన వసతి గృహసంక్షేమ అధికారులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే02: తెలంగాణపబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నూతనంగా నియమితు లైన జిల్లాలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ పరిధిలో గల ఎస్సి వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న ఆరు(6)వసతిగృహా లకు ఆరు మంది వసతి సంక్షేమఅధికారులనియామకం అయినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియామకం అయిన సంక్షేమ వసతి గృహ అధికారులు జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని వారినుద్దేశించి కలెక్టరు విధులపట్ల అంకిత భావముతో సేవా తత్పరత,నిజాయితీ నిబద్ధత కలిగి ఉండి పేద విద్యార్థుల యొక్క అభ్యున్నతికి కృషి చేయాలని,జిల్లాలో మొత్తము-13 వసతి గృహాలకు గాను(6) వసతి గృహాలలో ఖాళీలు ఉండగా ప్రభుత్వం వాటిని భర్తీ చేసింది వాటిలో

1. రాజేశ్వరి.ఎస్సి గర్ల్స్ హాస్టల్ కోస్గి,

2.సునీత ఎస్సి గర్ల్స్, హాస్టల్ మాగనూరు 3.బాబుఎస్సి బాయ్స్ హాస్టల్ మక్తల్.4.సాయి రెడ్డి ఎస్సి బాయ్స్, హాస్టల్ ధన్వాడ 5.ఎండి ఆఫ్రోజ్ , ఎస్సి బాయ్స్ నారాయణపేట 6.ఎం రాజ శేఖర్ రెడ్డి, ఎస్సి ఆనంద నిలయం మక్తల్ లకు నియామకము చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

## మే డే ను పురస్కరించుకొని ఎర్ర జెండా ఆవిష్కరణ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి: మే02:నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో మే డే ను పురస్కరించుకొని సీపీఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జెండాను ఆ గ్రామ శాఖ కార్యదర్శి హన్మంతు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఒక వైపు నిరుద్యోగం పెరిగిపోయి యువత చేడు అలవాట్లకు బానిసలవుతున్నారని అన్నారు. పాలక పార్టీలు ఆదాయమే పరమావధిగా ఎంచుకొని మద్యాన్ని విచ్చలవిడిగా గ్రామాల్లో బెల్టు షాపులు పెట్టి యువత ను మత్తులో ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మేల్కొని నిరుద్యోగం విద్యా వైద్యం కార్పొరేట్ కరనకు వ్యతిరేకంగా ఐక్యం కావాలని కోరారు.కార్యక్రమం లో తిరుమలయ్య, గోవిందప్ప,కిష్టప్ప,రోజా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మే 02 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ మండలపరిది లోని గన్యాగుల, పెద్దముద్దునూర్ గ్రామాలలో %రూజూ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం గన్యాగుల గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనులతో పాటు సీసీ రోడ్డు పనులకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సౌకర్యంగా ఉండేందుకే ప్రభుత్వం గ్రామాలలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల ప్రెసిడెంట్ కోటయ్య,ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి,శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు ఇరు గ్రామాల కార్యకర్తలు,రైతులు,డైరెక్టర్లు, పాల్గొన్నారు.



# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకువాలి




-జిల్లా యువజన క్రీడాధికారి సీతారాం

నాగర్ కర్నూల్, టౌన్ - మే 02 ప్రజా జ్యోతి : జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యం లో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం ఫుట్బాల్ అండ్ వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని జిల్లా యువజన క్రీడాధికారి సీతారామ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాధికారి సీతారామ్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు ఎక్కువగా ఉండడం వలన ఉదయం సాయంత్రం శిక్షణ శిబిరంలో పాల్గొని క్రమశిక్షణతో మెలుగుతు కోచ్ చెప్పే మెలకువలు నేర్చుకొని క్రీడల్లో రాణించి జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు.క్రీడలు శారీర దారుఢ్యం, మానసిక వికాసానికి దోహదపడుతాయన్నారు.ఈ కార్యక్రమం లో వాలీబాల్ కోచ్ సత్యనారాయణ, ఫుట్బాల్ అసోసియేషన్ కోచ్ శ్రీకాంత్,యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్,ఫుట్బాల్ సీనియర్ క్రీడాకారులు సాయి శశాంక్,హేమ వరుణ్,జీవన్ రవిలు పాల్గొన్నారు.





# ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ ముస్లింల ర్యాలీ

**కుత్బుల్లాపూర్ మే 2(ప్రజా జ్యోతి) :** కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్ ( ప్రార్థన) అనంతరం, ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని. పాకిస్తాన్ మర్దబాద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు. మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు. పాకిస్తాన్ చేయించినట్టి హ్యామైన చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ది చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం లో ముస్లిం యువకులు, మత పెద్దలు భారీ గా పాల్గొన్నారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాం

**యాచారం, మే 02 (ప్రజాజ్యోతి):** బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కుల గణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం నందివనపర్తిలో బిజెపి బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పాల్గొన్న మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ 2010 లోనే బిజెపి తన వైఖరిని నాడు లోక్సభలో ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ అనుకూలంగా ఉన్నామని అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీకి లేఖ రాశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కులగణను పక్కనపెట్టి 2011లో కేవలం జన గణన మాత్రమే చేయడం జరిగిందని స్వాతంత్రం అనంతరం అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 2014 వరకు కుల గణన ఎందుకు చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్ల రాజకీయం, అధికారం తప్ప దేశం మీద తరతరాలు ఎలాంటి ప్రేమ ఉండదని ఆయన అన్నారు. ప్రధాని బీసీలకు అనుకూలంగా తీసుకున్న కుల గణన నిర్ణయాన్ని బీసీ కులాలు బీసీ సంఘాలు హర్షిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోగికార్ రమేష్, సామ సంతు, వంగూరు సాయి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుల గణన పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది

**శేరిలింగంపల్లి,మే 02 (ప్రజాజ్యోతి):** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మెమెంతో మాకంతా అన్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చెప్పటి దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కుల గణన నీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. శుక్రవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ నందు డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులతో కలిసి రాహుల్ గాంధీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి కి,మంత్రివర్గం ఆనాడు చెప్పటిన కులగణన వల్లే శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలిచినందుకు వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కులగణన మా (కాంగ్రెస్) పార్టీ నేత రాహుల్ గాంధీ పోరాటం అని,ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అని అన్నారు. రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,మల్లికార్జున్ ఖర్గే,కేసి వేణుగోపాల్,దిపాదాస్ మున్షీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులుకు,వివిధ పార్టీల



ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ ఎవరికి వ్యతిరేకం కాదు..అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నకే,బడుగు బలహీన వర్గాలు సామాజిక,రాజకీయ,ఉద్యోగాల్లో ఎదగాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,నాయకులు రెహమాన్, హనీఫ్,ఇస్మాయిల్, ముక్తార్,ప్రేమ్,న ాజిద్,లతీఫ్,ఖాజా,వెంకట్ రెడ్డి, చందు, రాంబాబు,ఆనంద్ సింగ్ మహిళలు శశిరేఖ,శ్రీజ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఉమాదేవి,మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో త్రివేణి హై స్కూల్ విద్యార్థుల

**త్రివేణి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన పిఎసి చైర్మన్ గాంధీ**

**శేరిలింగంపల్లి,మే 02 (ప్రజాజ్యోతి):** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ కి చెందిన త్రివేణి హై స్కూల్ విద్యార్థులు 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ ,విద్యార్థులను పథకాలతో అభినదించి, శాలువాతో సత్కరించి ఆశీర్వదించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభా కనబర్చి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను అని, 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం అని,పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యం



దిశగా అడుగులు వేసి లక్ష్యాన్ని చేరుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి లేదు అని ,ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరం అని ,మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని తల్లిదండ్రులకు ,సమాజంకు ఉపయోగపడేవిధంగా ఉండలని, తల్లిదండ్రులకు, సమాజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ అభిలాషించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ వర్డ్ క్లాస్ అంటేనే సమాజానికి బ్యాక్ బోన్- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన బీసీ ఎమ్మెల్యేల బృందం**

**రాజేంద్రనగర్, మే 02 (ప్రజా జ్యోతి)** బ్యాక్ వర్డ్ క్లాస్ అంటేనే సమాజానికి బ్యా: ్ బోన్ లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసి, సన్మానించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపిల బృందం. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపి విద్యా ఉద్యోగ నియామకాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించింది అన్నారు అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం ముద్ర వేసి దేశానికే ఇది ఒక ఆదర్శం అని అన్నారు బీసీల ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరింది



అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటప్ : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన బీసీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం



# నగరంలో మరో ఆటమ్న్ సెలూన్ అందుబాటులోకి

**ఆటమ్న్ సెలూన్ 6వ బ్రాంచ్ ను ప్రారంభించిన అందాల నటి డింపుల్ హయాతి...**

**హ్యాపీనెస్ మోస్ట్ బ్యూటిఫుల్...డింపుల్ హయాతి...**

**బంజారాహిల్స్,మే2(ప్రజాజ్యోతి) :** హెయిర్ బ్యూటీ మరియు నెయిల్ సర్వీసులతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న ఆటమ్న్ సెలూన్, మరో కొత్త సెలూన్ ని నటి డింపుల్ హయాతి మరియు బిసినెస్ హెడ్, కో ఫౌండర్ శ్రీధర్ తో కలసి ప్రారంభించారు. అనంతరం నటి డింపుల్ హయాతి మాట్లాడుతూ ఆటమ్న్ సెలూన్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా గా ఉందని అన్నారు. ఆటమ్న్ సెలూన్ బిసినెస్ హెడ్ మరియు కో ఫౌండర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మేము హెయిర్ బ్యూటీ, బ్రైడల్ మరియు నెయిల్ ఆర్ట్ వంటి విభిన్న సేవలను ఎక్స్పర్ట్ల సహాయంతో అందిస్తున్నాము. కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా ధరలను అనుకూలంగా ఉంచి, మంచి క్వాలిటీ సేవలను అందించడం మా లక్ష్యం" అని కొత్త సెలూన్ రంగంలోకి వచ్చే వారి మేము ఫ్రాంచైజ్ అవకాశం కలిపిస్తున్నాం అని తెలిపారు.

### భువనగిరి ఎంపీని కలిసిన కాంగ్రెస్ నేత మాణిక్యం

**చేవెళ్ల మే 02(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు తలారం మాణిక్యం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీని శాలువాతో తో సన్మానించారు.

# కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి వెంకట్రావునగర్ లో శ్వేతాసుధీర్ వెలుగోటి నూతనంగా ఏర్పాటు చేసిన కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్స్ ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ బేకరీని ఏర్పాటు చేసిన శ్వేతాసుధీర్ వెలుగోటి ని అభినందించారు.



# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మే డేను కార్మికులు జరుపుకుంటున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మన దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని మండిపడ్డారు. మే డే పోరాటం 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటం అని కానీ నేటి మన పాలకులు 8 గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పొడిగించాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న, ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యాలల ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఎల్లయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు మల్లయ్య అంగన్వాడీ, టీచర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి, వృత్తి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటా



**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** చెరువుల చెరువుల సమీపంలో ఉన్న పేద ప్రజలకు న్యాయం చేపట్టాలని హైడ్రా అధికారులతో దకూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. అనంతరం నల్లచెరువు వద్ద అధికారులతో చెరువును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేస్తూ టీడీఆర్ విషయంలో గానీ సరిహద్దుల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నిరుపేదలకు ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని తెలిపారు. చెరువులు సుందరీకరణకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుందని, భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటే మానవాళి మనుగడ సుభిక్షంగా ఉంటుందని గుర్తు చేశారు.



# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే

**రాయికోడ్ మే 2 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన రాయికోడ్ : శోని శ్రీ వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున బిఆర్ఎస్ యువ నాయకులు మొట్లకుంట సంగమేశ్వర్ గారి పిల్లల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్ పటేల్, వరం మాజీ వైస్ ప్రెసిడెంట్ తుకారం, విట్టల్ రావు కుల్కర్ణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో పుడమి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం
- పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి
- ప్రిన్సిపల్ ఉస్మాన్, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి




**యాచారం, మే 03 (ప్రజాజ్యోతి):** 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పుడమి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు తలమానికంగాను తలకట్టుగాను నిలిచి ప్రభంజనం సృష్టించారు. పుడమి పాఠశాలల డైరెక్టర్ సంజీవ్, చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పుడమి హైస్కూల్లో శుక్రవారం పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఉస్మాన్, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 600 మార్కులగాను ప్రణవి 565 మార్కులు, చందన 558, యశిక 548, బృందావని 534 ఇతర ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తదనుగుణంగా లక్ష్యం సిద్ధించేలా లక్ష్యసాధనలో అడుగులు ముందుకు వేయాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా లక్ష్యం విడవకుండా కష్టపడి పనిచేస్తే లక్ష్యం చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన వారిని భవిష్యత్తులో విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి:

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ మే 2(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

## ప్రధాని మోడీ పాలనలో ప్రపంచ దేశాల చూపంతా భారత్ వైపే – బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**కాటేదాన్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు**

**రాజేంద్రనగర్, మే 02 (ప్రజా జ్యోతి):** ప్రధాని మోడీ పాలనలో ప్రపంచ దేశాల చూపంతా భారత్ వైపే చూస్తున్నాయని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ పై దృష్టి పెట్టి కేంద్రం జనాభా లెక్కల తో పాటు కులగలను సంబంధించి కులకర్ణ చేపట్టాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి లోని బిజెపి కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ప్రధాన నరేంద్ర మోడీ తృత్వంలో అసాధారణమైన నిర్ణయాలను తీసుకుంటూ దేశంతో పాటు ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విధంగా నరేంద్ర మోడీ కొనసాగుతుందన్నారు. ఆయా రాష్ట్రాల్లో కుల గణన పారదర్శకంగా లేదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయంతో దేశ ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, నాయకులు రావుల భాస్కర్, జగన్, పాండు యాదవ్, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ, అంజమ్మ, నందిని, ప్రభుదాస్, రాజ వర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివ,శంకర్, రామారావు, శేఖర్, రవి, అంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దేవాలయ ప్రతిష్టా మహోత్సవానికి భారీగా తరలిరండి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే02 (ప్రజా జ్యోతి)** శ్రీ మధుబయ వేదాంత ప్రవర్తకాచార్యులు, పరమహంస పరివ్రాజాకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో, శ్రీ మధు భయ వేదాంత ప్రవర్తకాచార్యులు, పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ భాష కార సిద్ధాంత పీఠాధిపతులు అనంత శ్రీ విభూషిత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల పరిధిలోని మునగనూరు గ్రామం రామానుజన్ నగర్ కాలనీ యందు శ్రీ గోవింద క్షేత్రములో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవము నిర్వహించేందుకు సంకల్పించడం జరిగిందని, నిర్వాహక కమిటీ సభ్యులు పీవీ నరసింహారావు తెలిపారు. ఈనెల 2 శుక్రవారం నుండి ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని,ఈ నెల 8 గురువారం రోజు వరకు ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తామని,అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు, శ్రీ శ్రీ త్రిదండి శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేసి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మునగనూరు గ్రామానికి చెందిన భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పివి నరసింహారావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



## హైదరాబాద్ ఫుడ్ ఇండియా ఎక్స్పో-25కు స్పాన్సర్గా కేఆర్బీఎల్

**హైదరాబాద్, మే 02 (ప్రజా జ్యోతి):** ఆహార పరిశ్రమలో గ్లోబల్ లీడర్, ప్రపంచంలోని నెం.1 ఇండియా గేట్ బాస్మతి రైస్ మాతృసంస్థ అయిన కేఆర్బీఎల్ లిమిటెడ్ హైదరాబాద్లోని ప్రీమియర్ ఫుడ్ ఇండియా ఎక్స్పో–2025కు టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించనుందని కేఆర్బీఎల్ మోడర్న్ ట్రేడ్, ఈ-కామర్స్ విభాగం మార్కెటింగ్, బిజినెస్ హెడ్ కునాల్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్పోలో ప్రధానంగా కేఆర్బీఎల్ వారి ప్రధానమైన ఉత్పత్తులు ఇండియా గేట్ బాస్మతి రైస్, యూనిటీ బాస్మతి రైస్, ఐబ్రీన్ బాస్మతి రైస్లత పాటు ఇటీవలే విడుదల చేసిన బిర్యానీ మసాలానుకూడా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

## పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కవలలు

- కవలల్ని అభినందించి ప్రశంసించిన గ్రామస్తులు

యాచారం, మే 02 (ప్రజాజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కవలలు ఇద్దరూ అసాధారణ ప్రతిభా నైపుణ్యాలతో మెరుగైన ఫలితాలు సాధించారు. మండల పరిధిలోని స్థానిక యాచారం గ్రామంలో ఒరుగంటి రమేష్ గౌడ్ కుటుంబానికి చెందిన ఇద్దరు కవలలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. మొదటి కుమారుడు మనోభిరామ్ గౌడ్ 600 మార్కులకు గాను 589, రెండవ కుమారుడు ప్రణయ్ రామ్ గౌడ్ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించారు. పట్టుదల సాధన విజయ తీరాలకు చేరుస్తాయని నిరంతరంగా కష్టపడి ఎంచుకున్న లక్ష్యం చేరేలా ప్రణాళిక బద్ధంగా చదవడం అభినందనీయమని పట్టు వదలకుండా పట్టుబడడం వల్లే విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించి పెడతాయని ఇందుకు నిదర్శనం కవలలని గ్రామస్తులు అభినందించి ప్రశంసించారు.



## హజ్, ఉమ్రా కొరకు షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రారంభం

**పరిగి, మే 02 పరిగి :(ప్రజాజ్యోతి)** హజ్, ఉమ్రా చేయాలనుకునే వారికి సౌలభ్యం కొరకు పరిగి పట్టణంలో షబ్బీర్ టూర్ అండ్ ట్రావెల్స్ తమ బ్రాంచ్ ఆఫీస్ ని ఏర్పాటు చేసింది. పరిగి పట్టణం మహ్మదీయ మస్జిద్ దగ్గర శుక్రవారం షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అఫ్జల్ హుసైన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ పరిగి పట్టణం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన వారికి హజ్ అలాగే ఉమ్రా కొరకు సులభమైన ప్రయాణ కర్చులతో చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెల 300 నుంచి 700 మంది ఉమ్రా కొరకు ఐదు నుండి ఎనిమిది బ్యాచ్లుగా మన ట్రావెల్స్ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఉమ్రా కొరకు మంచి ప్యాకేజీలు మా దగ్గర వున్నాయని తెలిపారు. ఉమ్రా వీసాతో హైదరాబాద్ నుండి డైరెక్ట్ ఫ్లైట్ ఉంటుందని అన్నారు. అనంతరం పరిగి బ్రాంచ్ నిర్వాహకులు అక్బర్ హుస్సేన్, అన్వర్ హుస్సేన్, ఇలియాస్ మాట్లాడుతూ పరిగి పట్టణంలో హజ్ ఉమ్రా యాత్రకు బయలుదేరివారికి మంచి ప్యాకేజీలతో డైరెక్ట్ ఫ్లైట్ తో సహా మంచి రూమ్ ఫెసిలిటీస్ అందిస్తున్నామని, ఇటువంటి మంచి సౌకర్యం మన పట్టణంలోనే ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా పొందవచ్చుని అన్నారు. అదేవిధంగా విజిట్ వీసా, ఏయిర్ టికెట్, రైల్వే టికెట్, మ్యారేజ్ సర్టిఫికేట్, ఆధార్, ఓటర్ ఐడి లాంటి ఇతర సేవలు కూడ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ముందు జాగ్రత్తగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి. జిల్లా పశు వైద్యాధికారి సదానందం.

**మోమిన్ పేట్ మే 2 ప్రజా జ్యోతి ):** మోమిన్ పేట్. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలంలోని ఎనికే పల్లి గ్రామంలో జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ సదానందం ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ టీకా వేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ సదానంద మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది మరియు ఒక నెలపాటు కొనసాగుతుంది ఈరోజు ఎన్కేపల్లి గ్రామంలో 224 ఆవులు మరియు 18 గేదెలకు టీకాలు వేయడం జరిగింది వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం తప్పనిసరి నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలు ప్రతి రైతు పాటించాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కోసం సిబ్బంది కృష్ణ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది



# ఫార్మాసిటీ రద్దయిందంటూనే మెగా, ఫ్యూచర్ సిటీలా..?

**ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు**

**ఫార్మాసిటీ రైతుల ప్రయోజనాలు కాపాడాలి**

**శాపంగా మారనున్న ఫ్యూచర్ సిటీని నిలిపివేయాలి**

**చట్టాలను ఉల్లంఘిస్తూ రైతుల హక్కుల్ని హరిస్తున్నారు**



**యాచారం, మే 02 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ భూ భాధిత రైతుల ప్రయోజనాలు కాపాడడంతోపాటు రైతుల పాలిట శాపంగా మారుతున్న ఫ్యూచర్ సిటీని నిలిపివేయాలని తెలంగాణ పీపుల్స్ జేఏసీ, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ, మానవ హక్కుల వేదిక పిలుపునిస్తుందని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఫార్మాసిటీని, ఫ్యూచర్ సిటీని రద్దు చేయాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు రైతులు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. నాయకులూ, రైతులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఫార్మా సిటీని రద్దు చేశామని చెబుతూనే దాని స్థానంలో మెగాసిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ ఎన్నో ఏర్పాటుకై సన్నాహాలు చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు భూములు వెనక్కు తిరిగి ఇవ్వకపోగా రైతులు వివరాలు ఆన్లైన్ ద్వారా పొందుపరచ లేదన్నారు. మళ్ళీ రైతులను తమ భూములను వదులుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఫార్మా సిటీ రద్దయిందని, భూస్వాధీనం కూడా రద్దు చేయాలని రైతులు హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం ఫార్మా సిటీ నిర్మాణం కోసం తెచ్చిన జీఓ 31ని సస్పెండ్ చేయలేదని దానిని ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు కోర్టు తెలిపిందని పేర్కొన్నారు. ప్రభుత్వ జీఓ ద్వారా, 7 మండలాల లోని 56 గ్రామ పంచాయతీలను రద్దు చేసి వాటిని ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీలో భాగం చేయడం ఈ ప్రాంత రైతుల జీవనాధార హక్కుల్ని హరించి వేయడమే అన్నారు. చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం పర్యావరణ అనుమతులు తీసుకున్న భూమిని మరొక ప్రయోజనం కోసం మళ్లించకూడదని అలాంటి చర్య తీసుకోవాలంటే, చట్టం ప్రకారం తగిన విధానాలు అనుసరించాలన్నారు. కోర్టు.. భూముల్ని స్వాధీనం చేసుకోవద్దని చెప్పినా వ్యవసాయ భూములని కంచెలతో చుట్టుముడుతోందన్నారు. అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఇక్కడి ప్రాంత ప్రజలు రైతులు నిరసన వ్యక్తం చేస్తే పోలీసు బలగాలను మోహరింపజేసి కోర్టు ఆదేశాలు ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరిస్తూ, భూములకి కంచె వేసే పనులు నిరంతరం కొనసాగుతున్నాయని ఈ ప్రక్రియను నిలిపివేయాలన్నారు. లేదంటే భవిష్యత్ కార్యాచరణను రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫార్మా సిటీ నాయకులు, రైతులు ఉన్నారు.

## పది పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు సన్మానించిన నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ యాజమాన్యం :

**కొడంగల్ మే 02 ప్రజా జ్యోతి న్యూస్ :** నవీన ఆదర్శ ప్లే %డ% హైస్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు. వారి తల్లిదండ్రులకు శాలువా మొమెంటుతో సన్మానించారు.. స్కూల్ యాజమాన్యం.. ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు మహీన్ 557/600, సాయి శ్రీ 547/600, వైష్ణవి 530/600, బిందు 528/600, బిలాల్ 506/600, అక్షిత 503/600, శరత్ 492/600, శివశంకర్ 490/600, శ్రీహరి 483/600, శివప్రసాద్ 451/600, జస్వంత్ 429/600,. తదితర విద్యార్థులకు. పాఠశాల ఫౌండర్ డి వెంకటయ్య. పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ 38 సంవత్సరాల.. సుధీర్ఘ అనుభవంలో ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతూ . ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తూ. 100% ఫలితాలు. అందిస్తూ. నాణ్యమైన విద్యను అందిస్తూ. వారి.ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ఏకైక పాఠశాల నవీన ఆదర్శ స్కూల్ అని తెలిపారు. అలాగే . భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఐఎఎస్ ,ఐపీఎస్, సైంటిస్టులు వంటి ఉద్యోగాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు .పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు మరియు100% ఫలితాలు. విజయదంక మోగించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయభిలాషులకు. ఉపాధ్యాయ బృందానికి. అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు..

# కోహెడ ప్లాట్ల వివాదంలో పోలీసులపై ఆరోపణలు సరికాదు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 02 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కోహెడ గ్రామంలో స్థల వివాదంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లోకి పోలీసులను లాగడం సరికాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి కోహెడ గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 951,952లో 7.28 ఎకరాల భూమి గురించి సామ్ రెడ్డి బాల్ రెడ్డి, మరి కొంతమంది వ్యక్తుల మధ్య వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో ప్లాటు యజమానులు సీనియర్ సివిల్ కోర్టు ఎల్బీనగర్ లో దాఖలు చేయగా కోర్టు %జువతీజువ్-ఋుశ్రీ అఱయబఅశ్రీఱశీఅ% ఆర్డర్ ఇవ్వడం జరిగింది. దీంతో సామ్ రెడ్డి బాల్ రెడ్డి 19-02-25 నాడు ఆ స్థలంపై పోలీసుల జోక్యాన్ని వ్యతిరేకిస్తూ రిట్ పిటిషన్ హైకోర్టు నందు దాఖలు చేయగా పోలీసులు,హైడ్రా, రెవెన్యూ ఆ స్థలం విషయంలో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో 01-05-25 నాడు ప్లాటు యజమానులు తమకు కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని తమ ప్లాట్లను చదను చేయడానికి జెసిబి తో క్లీన్ చేస్తుండగా సామ్ రెడ్డి బాల్ రెడ్డి మరికొందరు ప్లాట్ల యజమానులతో ఘర్షణకు దిగడంతో ఇరు వర్గాల వారికి గాయాలైనట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వివాదం లో ఉన్న స్థలంలోకి ప్రవేశించవద్దని స్పష్టంగా కోర్టు ఆదేశాలు ఉన్న దిక్కరించి ఎలా వెళతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.తప్పని సరి పరిస్థితుల్లో సదరు భూమిలోకి వెళ్లాలంటే పోలీస్ ప్రొటక్షన్ ఆర్డర్ తో వెళ్లవలసి ఉంటుంది. స్థానిక పోలీసులు జోక్యం చేసుకోమని కోర్టు నుండి ఆదేశాలు వస్తే అప్పుడు స్థానిక పోలీసులు వారికి రక్షణ కల్పిస్తారు. ప్లాటు యజమానులు సైతం వివాద స్థలంలోకి అడుగుపెట్టవద్దని కోర్టు ఆదేశాలు ఉండగా వాటిని ధిక్కరించి జెసిబి తో వెళ్లడం మరో కోర్టు ధిక్కరణ క్రిందకి వస్తుంది. వివాదంలో ఉన్న సదరు భూమిలోకి వెళ్ళవద్దని హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయని పోలీసు వారు చెప్పిన వినకుండా వెళ్లినట్లు తెలుస్తోంది.ఈ వివాదంతో సంబంధం లేని స్థానిక పోలీసులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఘర్షణ చోటు చేసుకున్న రోజు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ఓ శుభకార్యానికి హాజరు కావడానికి సెలవు పెట్టి వెళ్లినట్లుగా తెలుస్తుంది. చట్టానికి లోబడి అందరికీ అందుబాటులో ఉంటూ తమ విధులను నిర్వర్తిస్తున్న తమపై నిరాధార ఆరోపణలు రావడం పట్ల పోలీసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా నాగరాజు గౌడ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఆయనపై ఒక్క ఆరోపణ కూడా లేకపోవడం ఇక్కడ గమనించదగ్గ విషయం.



# యువత రాజకీయాల్లో రావాలి వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,మే 01(ప్రజాజ్యోతి):** దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు,అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కేఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి,మధు యాష్కీ గౌడ్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్ లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిదని,కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం,భారత రాజకీయాల భవిష్యత్తు,దేశం పట్ల దార్శనికత కలిగిన,రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయాల్లో మాకు ఆదర్శం,స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య జలమండలి విద్యుత్ శాఖ కార్మికులను సన్మానించిన బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,మే 01(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు జలమండలి వాటర్ లైన్మెన్ కార్మికులకు విద్యుత్ శాఖ కార్మికులకు ఘనంగా సన్మానించిన వీరి రామచంద్ర యాదవ్. జిహెచ్ఎంసి జలమండలి విద్యుత్ శాఖ కార్మికులు ప్రతినిత్యం కాలనీలో సేవలందిస్తున్నారు వారికి అసోసియేషన్ తరపున సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. కార్మికులకు యజమానులు, కాంట్రాక్టు సిబ్బంది,యజమానులు తగిన పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాలు టెంపర్వరిగా చేస్తున్న కార్మికులకు రెగ్యులర్ చేయాలని వారికి శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్మికులకు 24 గంటలు పని చేసి కార్మికుల శ్రమలు దోసుకుంటున్న స్థానంలో చికాగోలో కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి ప్రతి కార్మికుడు ప్రతిదినము ఎనిమిది గంటల పని దినం చేయించాలని పనికి తగ్గట్టుగా వేతనాలు కూడా ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేసి ఎందువరో బలిదానాలు చేశారు వారి పోరాటాలకు ఫలితంగా మీ 1మే డే చేయడం జరుగుతుంది కార్మికుల దినోత్సవం గా ప్రకటించడం జరిగింది ప్రతి మే 1న కార్మికులను గౌర వించుకోవడం వాళ్ళ జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వాలు ప్రతి కార్మికునికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్రం జనగణన, కులగణన నిర్ణయం పై బీజేపీ ఓబిసి మోర్చా

**- ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం**



**పరిగి, మే 02 పరిగి : (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో భారతదేశంలో జనగణన తోపాటు కులగణనను పై తీసుకున్న నిర్ణయానికి పరిగి పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచంద్రయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతదేశ ప్రతి పౌరుడు ఆహ్వానించే విషయమని, ఈ దేశంలో స్వతంత్రం రాకముందు నిర్వహించినటువంటి కుల గణన ఇంతవరకు నిర్వహించకపోవడం ద్వారా సమాజంలో ఉన్న కులాల మధ్యన ఆర్థిక అసమానతలు పెరగడం, వారి జీవన ప్రమాణం దెబ్బ తినడం దేశ అభివృద్ధిపై దీని ప్రభావం ఏర్పడింది అని అన్నారు. కులగలను భారతదేశంలో నిర్వహించి అన్ని వర్గాల యొక్క అభివృద్ధిని కోరుకున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ కుల గనన నిక్కచ్చిగా నిర్వహించి ఖచ్చితమైనటువంటి పద్ధతిలో వివరాలు సేకరించి అందరి అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని తెలిపారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో ముందుకు పోవడానికి కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం కోసం కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల జన గణనలతో పాటు కుల గణనని నిర్వహించి దేశ చరిత్రలోనే మరొక అధ్యాయాన్ని లిఖించడం జరుగుతుందని అన్నారు. ఇది భారతీయ జనతా పార్టీ యొక్క విజయం కేంద్ర ప్రభుత్వం యొక్క విజయం గా స్వాగతిస్తా ఉన్నాము కానీ కాంగ్రెస్ మేము చేసినటువంటి ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అపోహాలో వారి ప్రభుత్వంలో కనీసం కుల గణన కూడా ప్రతిపాదన చేయనటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు ప్రగల్బాలు పలకడం భారత ప్రజలందరూ ఈ విషయాలు గమనిస్తున్నారని తెలిపారు. విషయాన్ని ప్రతిపక్ష పార్టీ తెలుసుకోవాలని చెప్పేసి ఈ తెలంగాణను చేసినటువంటి కుల గణన ద్వారా అన్ని తప్పులు తడక లెక్కలతో సమాజంలో ఉన్నటువంటి కులాల మధ్యన చిచ్చు పెట్టే ప్రయత్నం చేసిందని, కాంగ్రెస్ యొక్క నిబద్ధత కేవలం వారి కుటుంబ పాలన పైనే తప్ప క్రింది వర్గాల నిమ్మ వర్గాల యొక్క అభివృద్ధి పైన ఎప్పుడూ లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అందరికీ అర్థమైందని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త సమాజంలోకి వెళ్లి ఈ విషయాల పైన పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి వి పెంటయ్య గుప్తా, పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు టీవీ నరసింహులు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు గుర్రపు రాజ్ కుమార్, వార్ల ఆంజనేయులు, నస్కల్ వెంకటయ్య, దోమ రమేష్ కుమార్, జైశ్రీరామ్, రుక్కుపల్లి నరసింహ, జాక సురేష్, మూడవత్ రాజు, ముకుంద శ్రీనివాస్ , అజయ్ గుప్తా, సిహెచ్ అనిల్ బీజేవైఎం, మంగళి మల్లయ్య,అడివి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్టాండులలో దొంగతనాలు చేసే ముఠాను అదుపులోకి తీసుకున్న పరిగి పోలీసుల



**పరిగి, మే 02 పరిగి : (ప్రజాజ్యోతి)** ర్టిసి బస్టాండులో గత నెల 4న ఇద్దరు ప్రయాణికుల దగ్గర నుండి బంగారు నగలు, నగదు దొంగిలించిన ముఠాను శుక్రవారం పట్టుకోవడం జరిగిందని పరిగి డిఎస్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పత్రిక సమావేశంలో దొంగల ముఠా వివరాలు వెల్లడించారు. ఏ-1 గా గుంజల గిద్దన్న అతని భార్య ఆగిరమ్మ వారి కూతురు కీర్తి తోపాటు గిద్దన్న బావ ప్రసాద్ అందరి నివాసము సిద్ధాపురం గ్రామము ఆత్మకూరు మండలం నంద్యాల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వీరందరూ కలిసి చాలా రోజుల నుండి రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ లో దొంగతనాలు చేసి తిరిగి వాళ్ళ ఊరుకు వెళుతుంటారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో నలుగురు కలిసి కావాలనే ఒకరినొకరు తోపుకొని గందరగోల పరిస్థితి సృష్టించి ప్రయాణికుల దృష్టి మళ్లించి వారి దగ్గర నుండి నగదు, బంగారు, వెండి నగలు దొంగతనం చేస్తుంటారు, అందులో భాగంగానే తేదీ ఏప్రిల్ 17 2025 న పరిగి బస్టాండులో పై తెలిపిన విధంగానే ఇద్దరి ప్రయాణికుల దగ్గర నుండి బంగారు నగలు నగదు దొంగతనం చేసి వాళ్ళ ఊరికి వెళ్లి పోయారు, అట్టి బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు చెక్ చేసి, పాత నేరస్తుల గురించి ఎంక్వయిరీ చేసి ఇంతకు మొదలు వివిద పోలిస్ స్టేషన్ల పరిదిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్లలో దొంగతనాలు చేసి పట్టుబడ్డ నేరస్తుల వివరాలను తెలుసుకొని ఒక నిర్ధారణకు వచ్చి గత 3 రోజుల క్రితం ఆగిరమ్మ, కీర్తి ప్రసాద్ లను పట్టుకొని విచారించగా నేరం అంగీకరించారని డిఎస్పి శ్రీనివాస్ పేర్కొన్నారు. నిదందితులను రిమాండ్ చేయనైనదని, అదేవిధంగా ప్రధాన నింధితుడు అయిన ఏ-1 గిద్దన్నను శుక్రవారం అదుపులోకి తీసుకొని విచారించగా వాళ్ళు తేదీ 17 ఏప్రిల్ న పరిగి ఆర్టిసి బస్టాండ్ లో వారే దొంగతనాలు చేసినట్లు అంగీకరించారని, తర్వాత దొంగిలించబడ్డ




సొత్తును ఏ-1 గిద్దన్న దగ్గర నుండి సుమారు మూడు తులాల బంగారు గుండ్లమాల, 13 వేల రూపాయల నగదును స్వాధీనంచేసుకోనైనదని తదుపరి వారిని రిమాండ్ గురించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందవి తెలిపారు. ఏ-1 గిద్దన్నపై వివిద పోలీస్ స్టేషన్ల పరిదీలలో 14 కేసులు ఉన్నాయని, అతని భార్య ఆగిరమ్మపై పెబ్బేర్, వనపర్తి పంజగుట్ట పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. పై స్వాధీనం చేసుకున్న సొత్తును కోర్టు ద్వారా భాదితులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అలాగే సిబ్బంది అయిన గోపాల్, జావీద్ పరిగి పిఎస్, బాలు నాయక్ బోంరాస్ పేట్ పిఎస్ లను డిఎస్పి తోపాటు పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి అభినంధించినారు.

# బస్సులో ఫోన్ పోగొట్టుకున్న స్వరూపకు తిరిగి అందజేత



**హుస్నాబాద్, మే 02 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్సులో ఫోన్ పోగొట్టుకున్న స్వరూప అనే మహిళకు హుస్నాబాద్ బస్ స్టాండ్ లో కంట్రోలర్ గూగులోతు శేఖర్, సెక్యూరిటీ సిబ్బంది లకావత్ వెంకటేష్ తిరిగి ఫోన్ అప్పగించారు. సిద్దిపేట నుండి రాజగోపాలరావు పేటకు ఆర్టీసీ బస్ లో వెళ్తూ ప్రయాణికురాలు స్వరూప ఫోను పోగొట్టుకుంది. విషయంను మహిళ కండక్టర్ కు తెలుపగా కండక్టర్ కంట్రోలర్ కు ఫోన్ ఇచ్చారు. కంట్రోలర్ బస్సు నెంబర్ ఆధారంగా ఫోన్ తీసుకొని మహిళకు ఫోన్ ఇప్పించారు. 15వేల రూపాయల విలువగల ఫోన్, ఫోన్ పౌచ్ లో ఉన్న ఆధార్ కార్డు, ఫోటోలు, 600 రూపాయలు తిరిగి మహిళకు అప్పగించారు. తిరిగి సకాలంలో ఫోన్ ఇప్పించడం పట్ల మహిళ సంతోషం వ్యక్తం చేస్తూ కంట్రోలర్, సెక్యూరిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# సీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



**జహీరాబాద్, మే 02 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** శుక్రవారం జహీరాబాద్ మండలం మల్చేల్మా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ? 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు గ్రామస్థుల కోరిక మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఇప్పేపల్లి పాక్స్ చైర్మన్ మచ్చె0దర్ మరియు మండల గ్రామ బిఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే మాణిక్ రావు కి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణలి గార్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనందం మాజీ ఎంపీటీసీ లు ఇస్మాయిల్, మోయిన్, రాములు, ప్రేమ్ సింగ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ, అధ్యక్షులు ,మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ ,మండల యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు చిన్నారెడ్డి, నాయకులు గోరెప్ప, భీమ్ రావ్, దత్తు రెడ్డి, మోహన్ రాథోడ్, శ్రీకాంత్, పిజి శంకర్,యేసు, శ్రీనివాస్, పాపన్న కయ్యూమ్, నసీర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే02:** ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్ధిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. 5 నుంచి 20వ తేదీవరకు 28 మండలాలలో రెవిన్యూ సదస్సులు గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు




సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ క్రిష్టినా, లా%డ% ఆర్డర్ డిజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సుల ద్వారా మద్దూరు మండలంలో మొత్తం 1341 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో 72 రెక్టిఫికేషన్ కేటగిరి, 140 సక్సేషన్ కేటగిరి, 123 అసైన్డ్, పిఒబి కేటగిరి, 113 సాదా బైనామా కేటగిరీల కింద దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.

# బాధ్యత ఏదైనా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**-జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోపనపల్లి శివశంకర్**



**అందోలు, (ప్రజాజ్యోతి):** ఏదైనా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన గోపనపల్లి శివశంకర్ అన్నారు. జోగిపేట పట్టణ అధ్యక్షులుగా తాను నిర్వర్తించిన బాధ్యతల పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులుగా తన ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యత ఏదైనా అంకితభావంతో పని చేయడం తనకు రివాజు అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాత్ర ఏదైనా పార్టీ ఎదుగుదల కోసం తన వంతు కృషి చేస్తానని, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తన బాధ్యత మరింత ఉత్సాహంతో నిర్వహిస్తానని అన్నారు. కాగా జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పుల్కల్-నవీన్, మునిపల్లి-ఉపేందర్, అల్లాదుర్-భాస్కర్ రెడ్డి, అందోల్ జోగిపేట- మహేష్వర్ పావని, రేగోడు-సంగమేశ్వర్, టేక్మాల్-శంకర్ లు నియమితులయ్యారు.

# కులగణనతో అర్హులకు సంక్షేమ పథకాలు

**మండల బిజెపి అధ్యక్షులు హరీష్**

**కొల్చారం (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న కులగణన తో పాటు జనగణను చెప్పాడుతు నందున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మండల బిజెపి అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో ఏ విధమైన కులగణన చేపట్టలేదు బడుగు బలహీన వర్గాల బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఈ కుల గణన ద్వారా నిజమైన సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా మండల




అధ్యక్షులు పూల్ సింగ్ , మాందాపూర్ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్ , రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, గంగరాజు, సంగయ్యపేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మదన్ , చిలిపి చెడు మండల నాయకులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛ రెడ్డి ని సన్మానించిన రెడ్డి సేవా సమితి

**నాగర్ కర్నూల్, మే 2ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీ పూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని స్వేచ్ఛ రెడ్డి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 587 సాధించి రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా నాగర్ కర్నూల్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాలూక అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని స్వేచ్ఛ రెడ్డి తండ్రి రాజేందర్ రెడ్డి ది సాధారణ కుటుంబమని,చిన్న వ్యాపారం చేసుకుంటు,రెడ్డి సేవా సన్నిధిలో చాలా కాలంగా పనిచేస్తున్నాడని స్వేచ్ఛ రెడ్డి చదువుల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.జిల్లా అధ్యక్షులు దొడ్ల నారాయణ రెడ్డి,కార్యదర్శి శ్యామ్ సుందర్,చంద్ర శేఖర్ రెడ్డి,మహిళా కార్యదర్శి యశోద రెడ్డి,పట్టణ అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి తదితరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో భగవంత రెడ్డి,బాల చంద్రారెడ్డి, యుగంధర్ రెడ్డి,ఆదిరెడ్డి రాజేంద్రరెడ్డి, కొండకింది మాధవరెడ్డి,నారాయణ రెడ్డి,తిరుపతి రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థినిని సన్మానించిన మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** మే02:నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రానికి చెందిన గీతాంజలి స్కూల్ విద్యార్థిని వద్ద వైష్ణవిని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 562 మార్కులు సాధించడం ఎంతో గొప్ప విషయమని భవిష్యత్తులో ఇలాంటివి ఎన్నో మార్కులు కష్టపడి సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థినికి తెలియజేశారు.మీ అమ్మ చనిపోయిన కూడా ఇంట్లో పనులు చేస్తూ మీ నాన్నకు తోడుగా ఉంటూ ఇన్ని మార్కులు తీసుకురావడం ఎంతో గొప్ప విషయం అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి విజయ్ కుమార్ చారి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆపదలోఉన్న వారికి చేసే సహాయం సంతోషాన్ని ఇస్తుంది

**-ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, మే 2 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండలం వెలుగొండ గ్రామానికి చెందిన దిడ్డి రామచంద్రయ్య 2020లో కరెంటు షాక్ గురై మరణించగా దాదాపు 5 ఏళ్లుగా విద్యుత్ అధికారుల ద్వారా అందాల్సిన ఐదు లక్షల ఆర్థిక సహాయం ఆగిపోవడంతో.ఈ విషయాన్ని శాయినిపల్లి మాజీ సర్పంచ్ అవంతి శంకర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని, ఇప్పటికే ఆలస్యమైందని బాధిత కుటుంబం ఆందోళన పడుతున్నారని అధికారులకు చెప్పడం తో శుక్రవారం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులు దిడ్డి రావులమ్మకి ఐదు లక్షల రూపాయల చెక్కును విద్యుత్ అధికారులు అందజేశారు.సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి కుటుంబ సభ్యులు,మాజీ సర్పంచ్ అవంతి శంకర్ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

**-ఇందిరమ్మ ఇళ్ళ పరిశీలనలో జిల్లా కలెక్టర్ బాధవర్ సంతోష్**



**నాగర్ కర్నూల్,మే 2 ప్రజా జ్యోతి :** మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా అదన కలెక్టర్ దేవ సహాయం,ఎంపీడీవో కోటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడి ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని,నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని,ఇప్పటివరకు ఎంత ఖర్చుయిందని,ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులనుండి కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలని బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని,ఎన్ని ఇండ్లు పెండింగ్ ఉన్నాయని,ఇప్పటివరకు ఎన్ని ప్రారంభ మయ్యాయని ఎంపీడీవోతో వివరాలు తెలుసుకున్నారు.బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.

## ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

**నాగర్ కర్నూల్, మే 2 ప్రజా జ్యోతి :** ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం,తహసిల్దార్ తబితరాణిలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని,ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి,ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా?రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో వారు స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని,కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి,కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా చేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని,తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు.నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు.తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి,అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అంతకుముందు రైస్ మిల్లును సందర్శించి ధాన్యం లోడింగ్ అన్ లోడింగ్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.

